జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు
ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 196 | SANDESHAM TIMES | శుక్రవారం 12 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



# ఏపీ క్యాబినెట్ భేటీ

**తాడేపల్లి వద్ద రూ.532 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం**

**ప్రభుత్వ ఉద్యోగులకు రెండు విడతల కరవు భత్యం మంజూరు**

**గిరిజన పాఠశాలల్లో 417 ఉపాధ్యాయ పోస్టుల అప్‌గ్రేడేషన్**

**కుప్పం చెక్‌డ్యామ్ పనులకు సవరించిన అంచనాలకు ఆమోద ముద్ర**

**కాలం చెల్లిన చట్టాల స్థానంలో కొత్త జైళ్ల చట్టం బిల్లుకు ఆమోదం**

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర పడింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రహదారుల విస్తరణ, ఉద్యోగుల సంక్షేమం, విద్యా రంగం, జైళ్ల సంస్కరణలకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

**మౌలిక సదుపాయాలకు పెద్దపీట**
రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారి 16పై భారీ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తాడేపల్లి వరకు 3.8 కిలోమీటర్ల పొడవున ఆరు

మిగతాది 2 లో...

# రాజకీయ ఉచ్చులో పడొద్దు

**ఓయూ విద్యార్థులకు సీఎం రేవంత్ హితవు**

**ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**


**రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలని విద్యార్థులకు సీఎం పిలుపు**

**గత పదేళ్లలో వర్సిటీని నిర్లక్ష్యం చేశారని రేవంత్ రెడ్డి విమర్శ**

**ఉద్యోగ ప్రకటనల్లేవంటూ సీఎం పర్యటనలో విద్యార్థుల నిరసన**

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) సమగ్రాభివృద్ధికి రూ.1000 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిన్న ఆయన ఓయూలోని ఆర్ట్స్ కాలేజీ ఎదుట జరిగిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వర్సిటీ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్‌ప్లాన్, డిజైన్లను, విద్యార్థుల సూచనల కోసం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. సమస్యలపై పోరాడే స్వేచ్ఛ విద్యార్థులకు ఎప్పుడూ ఉంటుందని, అయితే రాజకీయ పార్టీల ఉచ్చులో పడకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలని సూచించారు. "కష్టపడి చదువుకొని డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా ఎదగడంతో పాటు, నాయకులై రాష్ట్రాన్ని పాలించాలి" అని ఆయన ఆకాంక్షించారు. తనది ధైర్యం కాదని, ఓయూ విద్యార్థులపై ఉన్న అభిమానంతోనే ఇక్కడికి వచ్చానని తెలిపారు. గత పదేళ్ల పాలనలో యూనివర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ బిడ్డలు ఫామ్‌హౌస్‌లు అడగలేదని, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మాత్రమే కోరారని అన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, పేదవాడి మనసు చదవడం తనకు తెలుసని వ్యాఖ్యానించారు. రెండేళ్లలో ఓయూకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ

మిగతాది 2 లో...



# అమరావతికి శాశ్వత హోదా

**పార్లమెంటులో బిల్లు పెడతాం**

**సాంకేతిక కారణాలతోనే ఆలస్యం అవుతోందన్న పెమ్మసాని**

**అమరావతిపై జగన్ విషం కక్కుతున్నారని మండిపాటు**

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో గానీ, లేదా వచ్చే సమావేశాల్లో గానీ అమరావతిని ఏకైక

మిగతాది 2 లో...



# మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు

- మెస్సీ హైదరాబాద్ పర్యటన ప్రైవేట్ కార్యక్రమం అని రేవంత్ వెల్లడి
- ఈవెంట్‌కు హాజరు కావాలని రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం
- ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున,



మిగతాది 2 లో...

# సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థులే గెలిచారన్న టీపీసీసీ చీఫ్
- పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్మాత్మకంగా తీసుకున్నదని వెల్లడి

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తొలి విడత సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ పీసీసీ

మిగతాది 2 లో...

# 'భారతరత్న'కు నిజంగా అర్హుడు

**తమిళ కవి సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న ఇవ్వాలని కోరిన పవన్**

**జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా నివాళి**

**ఆయన జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానన్న పవన్**



**జాతీయం, సందేశం టైమ్స్ :**
ప్రముఖ తమిళ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతికి భారతరత్న పురస్కారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. గురువారం సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు

మిగతాది 2 లో...

# హైదరాబాద్ వస్తున్న రాష్ట్రపతి ముర్ము

**డిసెంబర్ 17 నుంచి 21 వరకు సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస**

**రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**పాములు, కోతుల బెడద లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశం**

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌లో ఐదు రోజుల పర్యటనకు రానున్నారు. తన వార్షిక శీతాకాల విడిదిలో భాగంగా డిసెంబర్ 17 నుంచి 21 వరకు సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె బస చేయనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాష్ట్ర సచివాలయంలో

మిగతాది 2 లో...



## రాజకీయ ఉచ్చులో పడొద్దు



ఇచ్చారు. అయితే, సీఎం ప్రసంగంలో ఉద్యోగ ప్రకటనలపై స్పష్టత లేకపోవడంతో కొందరు విద్యార్థులు నిరసనకు దిగారు. సీఎం కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని నిలువరించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను అడ్డుకుని విద్యార్థులు నిలదీశారు. ఇదిలా ఉండగా, ఓయూ పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీకి పయనమయ్యారు

# అమరావతికి శాశ్వత హెూదా

రాజధానిగా గుర్తిస్తూ బిల్లు ప్రవేశపెడతామని ఆయన తెలిపారు. రాజధానిని 2014 నుంచి గుర్తించాలా? లేక ఇప్పటి నుంచి గుర్తించాలా? అనే దానిపై ఉన్న సాంకేతిక కారణాల వల్లే బిల్లు ఆలస్యమవుతోందని పెమ్మసాని వివరించారు. ఈ ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. అమరావతి బిల్లుపై వైసీపీ అధినేత జగన్ విషం కక్కుతున్నారని, ఆయనను శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు పాలన చేతకాకపోవడం వల్లే 34 వేల మంది రైతులు ఇచ్చిన భూములను



సద్వినియోగం చేసుకోలేక రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు. అమరావతిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే వేలాది మంది నిర్మాణ పనుల్లో పాలుపంచుకుంటున్నారని పెమ్మసాని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే 16 జాతీయ సంస్థలకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. త్వరలోనే హడ్కో, కాగ్, పోస్టల్ భవనం, కేంద్రీయ విద్యాలయాలు వంటివి అమరావతిలో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశామని ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్ వస్తున్న రాష్ట్రపతి ముర్ము

ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పటిష్టమైన భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ శాఖను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది, ఫైర్ టెండర్లు, ప్రత్యేక వైద్య బృందాలను నిరంతరం అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల సమన్వయంతో రోడ్లకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని సిద్ధంగా ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు. కోతుల బెడదను, తేనెటీగల సమస్యను నివారించేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు వికాస్ రాజ్, సీవీ ఆనంద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఏటా శీతాకాలంలో రాష్ట్రపతి హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేసి, ఇక్కడి నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది.

# ‘భారతరత్న’కు నిజంగా అర్హుడు



సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ లో ఓ పోస్ట్ పెట్టారు. సుబ్రహ్మణ్య భారతి భారతరత్నకు అన్ని విధాలా అర్హుడని పవన్ పేర్కొన్నారు. చెన్నైలో పెరిగిన తాను, సుబ్రహ్మణ్య భారతి జీవితం నుంచి మూడు ముఖ్యమైన పాఠాలు నేర్చుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. “1) మాతృభూమి పట్ల నిర్భయమైన నిబద్ధత, 2) మాతృభాషపై ప్రేమ, 3) బహుభాషా నైపుణ్యాలు, ఇతర భాషల పట్ల గౌరవం.. ఈ మూడు విషయాలు ఆయన నుంచి నేర్చుకోవాలి. ఆయన నిజంగా భారతరత్నకు అర్హుడు” అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు, హరీశ్ శంకర్ డైరెక్షన్ లో పవన్ కల్యాణ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘ఉస్తాద్ భగత్ సింగ్’ సినిమా అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి ‘దేఖ్లేంగే సాలా’ అనే ఫస్ట్ సింగిల్‌కు సంబంధించిన ప్రోమో ఇప్పటికే అంచనాలను పెంచేసింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించగా, దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. పూర్తి పాటను డిసెంబర్ 13న విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రాజకీయాలతో బిజీగా ఉన్నప్పటికీ, పవన్ కల్యాణ్ ఈ సినిమా షూటింగ్ కోసం సమయం కేటాయించడం పట్ల గతంలో చిత్రబృందం ప్రశంసలు కురిపించింది.

## మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు

రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు. ఈ ఈవెంట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. దిల్లీలో కలిసిన ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు. ‘మెస్సీ గోట్ ఇండియా టూర్’లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్ రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆయన పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు కూడా రెండు జట్లుగా విడిపోయి ఆడనున్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

అధ్యక్షుడు మహేశ్ కుమార్ స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. కాంగ్రెస్ మద్దతుదారు అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందని అన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అన్నారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని వెల్లడించారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని అన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్ పార్టీకి మరింత అనుకూలంగా మారిందని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల ప్రజాపాలన సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని



అన్నారు. ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

- ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు 43వ డివిజన్ లో ప్రజాదర్బార్
- సమస్యలు పరిష్కారం భారీగా తరలివచ్చిన ప్రజానీకం



**విజయవాడ సందేశం టైమ్స్** ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డూండీరాకేష్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ లో ఊర్మిళ నగర్ వీఎంసీ పార్క్ రోడ్ లో గల 43వ డివిజన్ తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు తరలిరావటం జరిగింది. టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ప్రతి వారం పశ్చిమ నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ లో వచ్చిన ఆర్జీలకు వారం, పదిహేను రోజులలోపు పరిష్కారం చూపించే దిశగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రభుత్వాధికారులతో కలిసి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అధిక సంఖ్యలో వచ్చిన ఆర్జీలను పి.జి.ఆర్.ఎస్ ఆన్ లైన్ ద్వారా వివిధ శాఖలకు పంపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ ప్రెసిడెంట్ మొరబోయిన రాంబాబు, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, కుంచం దుర్గరావు, ఎమ్.డి.జాహీద్, బడుగు వెంకన్న, క్లస్టర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి కురాకుల వెంకట రెడ్డి, టిడిపి నాయకులు కాంతారావు, మాదాల తిరుపతయ్య, కోటి, శ్రీను, వెంకటరావు, పెన్న ఈశ్వరమ్మ, ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఎ.ఎస్.వో, టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్ , ఎలక్ట్రిక్ , కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ క్యాబినెట్ భేటీ కీలక నిర్ణయాలు

లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎల్1 బిడ్‌ను ఆమోదించారు. ఈ ప్రాజెక్టులో ఇంటర్‌ఛేంజ్‌లు, వంతెనలు, అండర్‌పాస్‌లు కూడా భాగంగా ఉంటాయి. ఈ ప్రాజెక్టు కాంట్రాక్టు విలువ రూ.532 కోట్ల 57 లక్షలుగా నిర్ణయించారు. దీనితో పాటు, చిత్తూరు జిల్లా కుప్పంలోని పలార్ నదిపై ఉన్న చెక్‌డ్యామ్ మరమ్మతులు, పునర్నిర్మాణ పనుల కోసం సవరించిన పరిపాలనా ఆమోదాన్ని కేబినెట్ మంజూరు చేసింది. గతంలో రూ.10.24 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రూ.15.96 కోట్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.

### ఉద్యోగులు, విద్యారంగానికి ప్రాధాన్యం

ప్రభుత్వ ఉద్యోగులకు ఊరట కల్పిస్తూ రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 3.64 శాతం చొప్పున డీఏ చెల్లించనున్నారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని 417 పోస్టులను అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో



227 తెలుగు, 91 హిందీ భాషా పండితుల పోస్టులతో పాటు 99 వ్యాయామ ఉపాధ్యాయుల (పీడీ) పోస్టులను స్కూల్ అసిస్టెంట్ల కేడర్‌కు ఉన్నతీకరించారు.

### చట్టాలు, బోర్డులపై కీలక నిర్ణయాలు

బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేస్తూ జైళ్ల సంస్కరణల దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ రూపొందించిన ‘మోడల్ ప్రిజన్స్ యాక్ట్ 2023’కు అనుగుణంగా ‘ది ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్, 2025’ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. గంజాయి వంటి నేరాలకు పాల్పడిన ఖైదీలకు సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో సంస్కరణ తీసుకురావడంపై మరింత అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతోపాటు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు పునర్వ్యవస్థీకరణకు కూడా కేబినెట్ ఆమోదించింది. ఈ బోర్డుకు చైర్మన్‌తో పాటు నలుగురు సభ్యులను నియమించనున్నారు.

### విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి

పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించే క్రమంలో వైజాగ్%-%చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులకు కేబినెట్ పూర్తి ఆమోదం తెలిపింది. ప్రముఖ సంస్థ విరూపాక్ష ఆర్గానిక్స్‌కు 100 ఎకరాల భూమి కేటాయించాలని నిర్ణయించింది. అమరావతిలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐదు కంపెనీల ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసింది. రిలయన్స్ కన్జ్యూమర్ యూనిట్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కూడా తీర్మానించింది. రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గవర్నర్ బంగ్లా, దర్బార్ హాల్, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణానికి సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిని రాజధాని నిర్మాణంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.



## రేపల్లె నియోజక వర్గంలో అన్ని రహదారులకు మహర్దశ



స్రందేశం టైమ్స్ ంపల్లె,డిసెంబర్ 12 రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని పంచాయతీ రోడ్ల మరమ్మత్తులకు రూ. 2,123 కోట్ల నిధులు విడుదల భాగంగా రేపల్లె నియోజకవర్గానికి రూ.20.43 కోట్లు విడుదల చేయడంపై సంతోషం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసి ధన్యవాదములు తెలిపిన రేపల్లె శాసన సభ్యుడు మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్

## రాష్ట్రస్థాయికి ఎంపికైన 39 మందికి అభినందన సభ..



సందేశం టైమ్స్ జగ్గయ్యపేట, డిసెంబర్ 12. నేషనల్ ఎడ్యుకేషనల్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన స్వచ్ఛహీ సేవ పోటీలలో 250 మంది విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు. 39 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు . నలుగురు విద్యార్థులు 90 శాతం ప్రతిభను సాధించి ట్రోఫీ, మరియు ప్రశంసా పత్రాన్ని సాధించారు . వీరిలో టి.గీతిక ,యం పుణ్య శ్రీ, ఎస్ .హుమేరా ,జి సంజనా దేవి. మిగిలిన 35మంది స్వర్ణ పథకం ,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు .ఈ విద్యార్థిని విద్యార్థులందరీని సేతు రామమ్మల్ విద్యా మందిర్లో మంగళవారం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆశిష్ కుమార్ శ్రీ వాత్సవ , కరస్పాండెంట్ సెకండరీ ఫరూక్ మహమ్మద్ లు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఇలాంటి ప్రతిభను సాధించటం గర్వంగా ఉందని వారిని అభినందిస్తూ మెమెంటు, మెడల్స్, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

## అర కోర పనులతో సరిపెడుతున్న పేట మున్సిపల్....!



జగ్గయ్యపేట,సందేశం టైమ్స్ గొంతుక (డిసెంబర్ 12): మున్సిపల్ పరిధిలో డివైడర్ల పైన ఉన్న మొక్కలను కేవలం 20 మొక్కలను మాత్రమే కట్ చేసి మిగతావి మధ్యలో నే ఆపివేశారు. అత్యంత వేగంగా మిగతా మొక్కలను కూడా తక్షణమే పూర్తి చేసి వచ్చే ఎండాకాలం నాటికీ మున్సిపల్ పరిధి మొత్తాన్ని పచ్చదనం గా మొక్కలు నాటి నింపాలని తద్వారా కొంత మేర పేట కాలుష్యం మరియు వేసవి తాపం నివారించవచ్చు.అంతేకాకా పేట మొత్తం చూడడానికి ఇంకా అందంగా మారుతుంది.కాబ్బటి అర కోర పనులు కాకుండా ఈ విషయంలో పూర్తి స్థాయి పనులు చెయ్యాలని అని ప్రజలు ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే గొంతుక ద్వారా తమ గొంతుక ని, గళాన్ని వినిపిస్తున్నారు

## ఆర్ అండ్ బి రోడ్డు ప్యాచ్ వర్క్‌లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్.



సందేశం టైమ్స్ జగ్గయ్యపేట, డిసెంబర్ 12. జగ్గయ్యపేట పట్టణంలోని ఇటీవల కురిసిన 'మొంథా' తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ఆర్ అండ్ బీ రోడ్డుకు సంబంధించి జరుగుతున్న ప్యాచ్ వర్క్ మరమ్మత్తు పనులను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.రోడ్డు మరమ్మత్తుల నాణ్యత, పనుల ప్రగతి, ప్యాచ్‌లు వేయడం లో అనుసరిస్తున్న ప్రమాణాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు.తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఈ రోడ్డును యుద్ధప్రాతిపదికన, ఎటువంటి రాజీపడకుండా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు.ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, పనుల వేగాన్ని పెంచి త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జరిగే ప్రతి పని పారదర్శకంగా, ప్రామాణికంగా ఉండాలని, నాణ్యతపై ఎక్కడా అలసత్వం ప్రదర్శించవద్దని హితవు పలికారు. రోడ్డును పూర్తిస్థాయిలో పునరుద్ధరించడం ద్వారా ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ తులసి కృష్ణారావు,మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్, గట్టిడి దుర్గాప్రసాద్,18 వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు,14 వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్,9 వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, మల్లెల కొండయ్య,గుంజ నరసయ్య, కర్నాటి రఘు, ఆదిమళ్ల రమేష్, ప్రకాష్ మరియు ఆర్ అండ్ బి అధికారులు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం పై ఆర్డీవో కే బాలకృష్ణ సమీక్ష సమావేశం.



సందేశం టైమ్స్ పెనుగంచిప్రోలు, డిసెంబర్ 12. శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ రంగుల మహోత్సవానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. అమ్మ శరణం శ్రీ తిరుపతమ్మ శరణం అంటూ వీధులన్నీ అమ్మవారు శరణ ఘోష తో మారుమోగుతాయి. గతంలో అమ్మవారి పసుపు కుంకాల సమయంలో ఆలయ అధికారులు సిబ్బంది వలన జరిగిన కొన్ని తప్పిదాలు మరలా జరగకూడదని ఆర్డిఓకే బాలకృష్ణ ఆజ్ఞలు జారీ చేశారు. అమ్మవారి రంగుల మహోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగేటందుకు అన్ని శాఖల అధికారులు మరియు ఆలయ అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు. ఇప్పుడు ఈవో మారినందున ఆయనకు కొన్ని ఇక్కడ ఉన్న విషయాలలో పరిజ్ఞానం లేదు. మరలా కిందిస్థాయి సిబ్బందిపైనే ఆధారపడాలి.పసుపు కుంకాల విషయంలో ప్రభ బండ్ల వద్ద జరిగిన ఘర్షణ పై సుమారు 19 మంది యువకులు పై కేసులు పెట్టడం ,జైలు పాలు కావడం జరిగింది. అనుమతి లేకుండా జెయింట్ వీల్ కు పర్మిషన్ ఇచ్చి యువకుడు మరణానికి కారణమయ్యారు. సాక్షాత్తు అమ్మవారి ఆలయం ముందే పసుపు కుంకాలు నేలపాలైనవి. దీనికి కారణం ఓ వ్యక్తి అత్యుత్సాహం. అదే వ్యక్తి మరలా అమ్మవారి రంగుల మహోత్సవం సమయంలో ఉండటం కూడా చాలామంది భయపడుతున్నారు. కావున ఆర్డీవో వారు ప్రతి కార్యక్రమంలో ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే కార్యక్రమాన్ని నిర్వహించాలని భక్తులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు. చాలా చోట్ల అమ్మవారికి భక్తులు స్వచ్ఛందంగా దానధర్మాలు చేస్తారు. వాటిని కూడా ఆలయ అధికారులు ఆలయం తరుపున ఖర్చు గా చెప్పుకోవడం ఆనవాయితీ .అలాంటి వాటిని కూడా ఆర్డిఓ వారు పరిశీలన చేయాలని భక్తులు కోరుతున్నారు. గతంలో అమ్మవారి కళ్యాణం స్టేజి పైన కూడా స్టేజి అసౌకర్యంగా నిర్మించటం చేత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మరలా పునర్నిర్మాణం చేయించిన ఆర్డిఓ ను పలువురుఅభినందించారు. అమ్మవారి రంగుల మహోత్సవం ,కళ్యాణం వైభవంగా శాంతి యుతంగా జరగాలని అమ్మవారి భక్తులు ధార్మిక సంస్థలు కోరుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే బాలకృష్ణ, ఏసిపి, సీఐ వెంకటేశ్వరరావు ,ఈవో, ఎండిఓ, లు ,ఎంపీడీవోలు, వివిధ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మన ఓటు హక్కు మన వినియోగించుకుందాం



సందేశం టైమ్స్ ,మంచిర్యాల, డిసెంబర్ 12. బీసీ సంఘం మంచిర్యాల జిల్లా మహిళ అధ్యక్షురాలు రిటైర్డ్ టీచర్ సువర్ణ మేడం ఆధ్వర్యంలో ఎన్ .వై. మెమోరియల్ సొసైటీ వ్యవస్థాపకుడు మొహమ్మద్ హబీబ్ పాషా సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంఘ మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ మనకు అంబేద్కర్ రాజ్యాంగం రాయకముందు ఓటు హక్కు లేక బానిస బతుకులు బతికాం. రాజ్యాంగం వచ్చిన తర్వాత మన ఓటును రాజకీయ నాయకులు బీరు, బిర్యానీ, మందుకు ఆశపడి తప్పుడు వ్యక్తులకు ఓటేసి మీ అభివృద్ధి కుంటూ పడేలా చేయొద్దని, డబ్బులు ఇచ్చే నాయకుడు ఎప్పుడు కూడా మీ గ్రామ అభివృద్ధి సహకరించరు.ఓటు కోసం నోటు తీసుకోకుండా స్వచ్ఛందంగా రూపాయి కూడా ఆశించకుండా సరైన నాయకున్ని ఎన్నుకొని మీ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు.ఇదే కార్యక్రమం ఉద్దేశించి ఎన్వై మెమోరియల్ సొసైటీ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బులకు బిర్యాని కి మీ డబ్బులకుఆత్మగౌరాన్ని తాకట్టు పెట్టకూడదని అలా చేసినట్లయితే మనిషిగా బ్రతికున్న చనిపోయిన శవంతో సమానమని ఒకరోజు కట్టుకునే చీరనే 100 షాపులు తిరిగి ఎంచుకుంటాం అలాంటిది ఐదు సంవత్సరాలు పాలించే నాయకున్ని వాళ్ళిచ్చే నోట్ల కోసం ఆశపడి వాళ్ళ ఇంటి ముందు చేతులు కట్టుకుని నిలబడే పరిస్థితి తెచ్చుకోకూడదని రాష్ట్రపతి దేశానికి మొదటి పౌరుడు అయితే సర్పంచి గ్రామానికి కూడా మొదటి పౌరుడు అని చెప్పారు. నాయకుని ఎంచుకునేటప్పుడు ఒకటికి పది సార్లు ఆలోచించి సరైన నాయకున్ని ఎన్నుకోవాలని నిర్దేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంద్రవెల్లి గ్రామ ప్రజలు ఓటర్లు మరియు బీసీ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు సువర్ణ మేడం ఎన్ వై మెమోరియల్ సొసైటీ వ్యవస్థాపకుడు మహమ్మద్ హబీబ్ పాషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులకు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ వేదిక పరిచయం చేసిన స్వర్ణ మేడమ్ కు హబీబ్ పాష పాదాభివందనాలు తెలియజేశారు.

## పారిశుద్ధ్యానికి మరింత బలం, నందిగామలో కొత్త డస్ట్‌బిన్‌ల పంపిణీ

సందేశం టైమ్స్ ,నందిగామ, డిసెంబర్ 12. పట్టణ పరిశుభ్రత కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యచొరవ %-% పారిశుద్ధ్య కార్మికులకు తడి, పొడి చెత్త డస్ట్‌బిన్స్ అందజేత.గురువారం నాడు నందిగామ పురపాలక సంఘం పరిధిలో పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన కొత్త తడి, పొడి చెత్త డస్ట్‌బిన్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.పట్టణ ప్రజల స్థాయిలో చెత్త వేరు వేరు చేయించే అలవాటును పెంపొందించేందుకు, అలాగే పారిశుద్ధ్య కార్మికుల పనిభారం తగ్గించేందుకు ఈ కొత్త డస్ట్‌బిన్లు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు, శుభ్రమైన నందిగామ నిర్మాణానికి పురపాలక సంఘం, సిబ్బంది, ప్రజలు కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పట్టణ శుభ్రత కోసం వారు చేస్తున్న కృషిని మెచ్చుకుంటూ, ప్రభుత్వం తరపున




అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు, రక్షణ సామగ్రి అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పురపాలక చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బోధనతోపాటుఆటలు కూడా ఆరోగ్యాన్ని అందిస్తాయి.

సందేశం టైమ్స్ పెనుగంచిప్రోలు, డిసెంబర్ 12. ఉపాధ్యాయులు పని ఒత్తిడి నుండి కొంత విరామం పొందటానికి తమ విధిని చైతన్యవంతంగా చేయడానికి ఆటలు తోడ్పడతాయని పెనుగంచిప్రోలు ఎంఈఓ 2 అన్నారు. గురువారం నాడు ఆయన ఉపాధ్యాయుల ఆటల పోటీలలో భాగంగా పెనుగంచిప్రోలు బాలుర ఉన్నత పాఠశాలలో క్రికెట్ మ్యాచ్ ను, బాలికల ఉన్నత పాఠశాలలో త్రోబాల్ ను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు కే జలజ, నక్కా .బాబురావుల ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి చెందారు. మండలంలో ఎక్కువమంది ఆటలలో పాల్గొనడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ ఉత్సాహంతో రాబోయే పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ పోటీలు ముగిసిన తర్వాత ఆటలలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వేగినేటి



వెంకటరమణ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, బాబు ప్రసాద్, ప్రభుదాస్ , ఆనంద్, పల్లి మురళి, ఉష ,త్రివేణి, రాము నాయక్, పద్మ, అనూష, సుమలత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఈఎన్టి హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి దామోదర



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 11డిసెంబర్** రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్న బైపాస్ రోడ్డు లోని రెవిన్యూ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన డా.శ్యామ్ %జుచీ డ% జనరల్ హాస్పిటల్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను , ఆధునికంగా ఏర్పాటు చేసిన ఏకీప్మెంట్ ను పరిశీలించారు . ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో విద్య , వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . రాష్ట్రము లో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలందరికీ ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఆధునిక వైద్యసేవలను అందిస్తున్నామన్నారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అన్ని సదుపాయాలతో ప్రవేట్ రంగంలో %జుచీ% , జనరల్ వైద్యసేవలను ప్రజలకు అందించేందుకు ముందుకు వచ్చిన డా. శ్యామ్ ఆసుపత్రి నిర్వాహకులకు , డాక్టర్ లకు , నర్సింగ్ సిబ్బంది కి మంత్రి అభినందనలు తెలిపారు .



# సిమెంటులో ఫ్లై యాష్ మిక్స్ కలిపి అమ్ముతున్న కస్తూరి సిమెంట్స్ పై చర్యలు



**సందేశం టైమ్స్ అనంతపురం ,డిసెంబర్ 12.** సిమెంట్ లో ఫ్లై యాష్ ను మిక్స్ చేసి ఒరిజినల్ సిమెంట్ గా అక్రమంగా అమ్ముతున్న కస్తూరి సిమెంట్స్ పై విజలెన్స్ అధికారుల ఆకస్మిక దాడి”. అనంతపురము ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి అయిన వైబిపి.టిఏ ప్రసాద్ వారి ఆధ్వర్యంలో విజలెన్స్ అధికారులు, కమర్షియల్ టాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, లీగల్ మెట్రాలజి మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తముగా శ్రీసత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, బూదిలి గ్రామంలో గల కస్తూరి సిమెంట్స్ యూనిట్ పై ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది. సదరు యూనిట్ కు (ఫోర్ట్ ల్యాండ్ ఫోజోలోనా సిమెంట్) క్రింద జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలదు. వీరు ఫ్లై యాష్ ను మరియు పిపిసిను నిర్ణిత మోతాదు కన్నా ఎక్కువ కలిపి నకిలీ అల్ట్రాటెక్ సిమెంట్ సంచులలో నింపి కర్నాటక రాష్ట్రానికి తరలించి ఒరిజినల్ అల్ట్రాటెక్ సిమెంట్ గా అమ్ముతున్నట్లు తనిఖీ అధికారులు గుర్తించారు. దీనిని అల్ట్రాటెక్ సిమెంట్ అధికారులు డూప్లికేట్ అల్ట్రాటెక్ సిమెంట్ గా గుర్తించారు.

తనిఖీ అధికారులు వెంటనే 340 సిమెంట్ బ్యాగులతో కర్నాటకకు బయలుదేరుతున్న కేఏ53%దీ% ,3976 లారీ ని మరియు అల్ట్రాటెక్ సిమెంట్ అని ముద్రించి వున్న 88ఖాళి సంచులను జప్తు చేసి అల్ట్రాటెక్ సిమెంట్ అధికారులచేత కస్తూరి సిమెంట్స్ యూనిట్ యజమానులపై స్థానిక పొలిసు స్టేషన్ నందు బీఎన్ఎస్ యాక్ట్, 2023, ట్రేడ్ మార్క్ యాక్ట్, 1999 మేరకు క్రిమినల్ కేసు నమోదు చేయించడం జరిగినది. లీగల్ మెట్రాలజి శాఖల అధికారులు ఏడు (7) కేసులు నమోదు చేయడమైనది .మరియు కస్తూరి సిమెంట్స్ యూనిట్ యజమానులపై కమర్షియల్ టాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కూడా సంబంధిత శాఖల నిబంధనలు అతిక్రమించడంపై చట్ట ప్రకారం చర్యలుతీసు కుంటున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం మేరకు నకిలీ సిమెంట్ ను తయారు చేసి అమ్మడం వలన కోట్లాది రూపాయల పన్ను ఎగవేత జరిగినట్లు తెలుస్తున్నది.

# సాయిపేటలో ఇంటింటి ప్రజా పరిచయం

## అభ్యర్థి సమస్యల పరిష్కారం పట్ల హామీ



**సందేశం టైమ్స్ :** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం సాయిపేట గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ప్రజలను కలుసుకుంటూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలు, ప్రజా సేవలపై తమ భావనలను ఓటర్లకు తెలియజేస్తున్నారు. స్థానిక అభ్యర్థిగా నిలిచిన ఆలూరి సంతోష గురువారం గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి ప్రజలతో మాట్లాడారు. గ్రామస్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుంటూ భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ప్రజల్లోనే ఉంటూ వాటిని పరిష్కరించేందుకు పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. గ్రామస్థులు ప్రజాస్వామ్య హక్కును వినియోగించి, అభ్యర్థుల పనితీరు, సామర్థ్యం, గ్రామాభివృద్ధి కోసం ఉన్న దృష్టిని పరిగణనలోకి తీసుకుని తమ ఓటు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు, యువత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికలు: మధ్యాహ్నం 1 గంటవరకు 87.77% పోలింగ్



**సందేశం టైమ్స్ :** మండలాల వారీగా శాతం వివరాలు విడుదల సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉదయం నుండి ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగిస్తున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రకటించింది. మొత్తం జిల్లాలో ఈ సమయానికి 87.77% పోలింగ్ నమోదైంది. మండలాల వారీగా పోలింగ్ శాతం ఇలా ఉంది: ఆత్మకూర్ (ఎస్) %- 87.65 జాజిరెడ్డిగూడెం %- 89.63 మద్దిరాల %- 88.65 %- 88.93 నాగారం %- 86.75 సూర్యాపేట %- 88.65 తుంగతుర్తి %- 84.31 తిరుమలగిరి %- 89.05 జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొని ఉందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు ముందు లైన్లో నిలబడ్డవారి ఓట్లను కూడా నమోదు చేసిన తర్వాత చివరి పోలింగ్ శాతం మరికొద్ది సమయంలో ప్రకటించనున్నట్లు యంత్రాంగం తెలిపింది.

# బహిరన్ డిబ్బ గ్రామ సర్పంచ్ గా పంపాటి వీరప్ప విజయభేరి



**సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ ఇంచార్జి డిసెంబర్ 11** గ్రామ సర్పంచ్ ఎన్నికల ఫలితాలాల్లో అల్లాదుర్గం మండలం బహిరన్ దిబ్బ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పంపాటి వీరప్ప గెలుపొందారు. సమీప పోటీ దారుడు నర్సప్ప పైన 29 ఓట్ల మెజారిటీ తో విజయం సంధించాడు.దీనితో పార్టీ నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు టపాసులు పేల్చి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ప్రజలు కోసం అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల సమస్యలనుతీర్చి అండగా ఉంటానని సర్పంచ్ వీరప్ప మాట్లాడారు.

# జాతీయ సేవా పథకంలో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరం.



**సందేశం టైమ్స్ పెనుగంచిప్రోలు, డిసెంబర్ 12.** శివాపురం గ్రామంలో మంగళవారం జాతీయ సేవా పథకం లో భాగంగా వ్యవసాయ కళాశాల, బాపట్ల విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు వారి సౌజన్యంతో ఉచిత పశు వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ , మండల పశువైద్యాధికారి, పెనుగంచిప్రోలు మరియు వారి సిబ్బంది మరియు డాక్టర్ జశ్వంత్ రెడ్డి, పశు వైద్య శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు లు దాదాపు 96 పాడిపశువులను 104 మేకలను పరీక్షించి వివిధ వ్యాధుల నివారణకు ఉచితంగా ఇంజెక్షన్లు చేసి అవసరమైన మందులను, మినరల్స్, ప్రోబయోటిక్స్ లను పంపిణీ చేసినారు. పశువులు చూడు కట్టడానికి కృత్రిమ గర్భధారణ పద్ధతిలో ఇంజెక్షన్లను ఇచ్చినారు. మేకలను పరీక్షించి నట్టల మందులను ఉచితముగా ఇవ్వడం జరిగినది. మేకలలో ఇతర వ్యాధుల నివారణకు ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు సమన్వయకర్త డాక్టర్ రవి కిషోర్ మరియు జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి. రవీంద్రారెడ్డి , డాక్టర్ అబ్దుల్ సలాం , డాక్టర్ పి సుధా జాకబ్, డాక్టర్ వి సీతారామ్ బాబు మరియు శివాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

# బేతపూడి లో జల జీవన్ మిషన్



**సందేశం టైమ్స్ రేపల్లె,డిసెంబర్ 12** రేపల్లె రూరల్ మండలం బేతపూడి పంచాయతీ లో జల జీవన్ మిషన్ ద్వారా 91 లక్షలతో మూడు వాటర్ ట్యాంక్ లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ మరియు బేతపూడి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు...

# క్రిస్మస్ క్యారియల్స్...



**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి డిసెంబర్ 10** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల్ మరవేల్లి గ్రామంలో క్రిస్టమస్ పండగ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ఏసుక్రీస్తు పుట్టిన సందర్భంగా డిసెంబర్ 25 పురస్కరించుకొని సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రేవ జి. దేవదాస్ గురువులు ఇంటింటా ప్రార్ధనలు చేస్తూ ఏసుక్రీస్తు మన కొరకే జన్మించినాడు. అని పాటలు పాడుతూ ప్రార్ధన చేశారు

# తిరుపతమ్మ దేవస్థానము లో హెూమ్ గార్డ్ లను వ్యక్తిగత పనులకి వాడుతున్నారు అంటూ తీవ్ర విమర్శలు



**పెనుగంచిప్రోలు,సందేశం టైమ్స్ (డిసెంబర్ 12):** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ దేవస్థానము లో ఉన్న హెూమ్ గార్డ్ సిబ్బంది ని దేవస్థానము అధికారులు తమ వ్యక్తిగత కార్యకలాపాలకు యదేచగ్గా వాడుతున్నారని,అలా వాడడం ద్వారా దేవాలయం లో వారి యొక్క పనుల్లో జాప్యం మరియు కొంత మేర సిబ్బంది కొరత అంతేకాక భక్తులకి అసౌకర్యం ఉందని తీవ్ర ఆరోపణలు వినపడుతున్నాయి.ఇప్పటికైనా దేవాలయ సిబ్బంది ని దేవాలయం లోనే వారి యొక్క బాధ్యతలు నిర్వహించేలా చెయ్యాలని భక్తులు కోరుతున్నారు

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006